కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 17, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఖమ్మం నగరం

# రాష్ట్రానికే ఆదర్శం

- 75 ఏళ్లలో జరగని అభివృద్ధి ఏడేళ్ళలో జరిగింది
- నాడు కనీస సౌకర్యాలు కరువు.. నేడు కార్పొరేషన్లుకు రోల్ మోడల్
- కేసీఆర్, కేటీఆర్ సహకారంతోనే ఇంతటి అభివృద్ధి సాధ్యం అయింది
- ఐదు డివిజన్ లలో రూ.10.23 కోట్లతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌లు ప్రారంభం
- త్రీ టౌన్ ప్రజల దాహార్తిని తీర్చే 23 లక్షల సామర్థ్యం గల టాంక్ బహుబలి
- రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా పట్టణ ప్రగతి దినోత్సవం కార్యక్రమంలో 5 ఓవర్ హెడ్ ట్యాంక్స్ ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యావత్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలో త్రాగునీటి శాశ్వత పరిష్కారంలో భాగంగా రూ.10.23 కోట్లతో నిర్మించిన 5 డివిజన్లలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ లను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 20వ డివిజన్ రామ చంద్రయ్య నగర్ లో రూ.1.80 కోట్లతో నిర్మించిన 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్, 23వ డివిజన్ ఎస్‌పీ ఆఫీస్ రోడ్‌లో రూ.1.65 కోట్లతో నిర్మించిన 9లక్షల సామర్థ్యం గల ట్యాంక్, మిగతా 2లో..




## తెలంగాణ పట్టణాల సొగసు

# చూడ తరమా..

- దేశంలోని మిగతా నగరాలకు దీటుగా అభివృద్ధి
- సీఎం కేసీఆర్ విజన్ తోనే తిరుగులేని అభివృద్ధి
- పట్టణ ప్రగతి వేడుకల్లో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ పట్టణాల సొగసు చూడ తరమా.. దేశంలోని మిగతా నగరాలకు దీటుగా అభివృద్ధి చెందుతూ, సీఎం కేసీఆర్ విజన్ తోనే తిరుగులేని అభివృద్ధి సాధించిన పల్లెలు, పట్టణాలు తిరుగులేని అభివృద్ధి సాధించాయని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇల్లందు మున్సిపాలిటీ పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన పట్టణ ప్రగతి మిగతా 2లో..

## ఎమ్మెల్యే సండ్ర ఆధ్వర్యంలో

## అంబరాన్నంటిన పట్టణ ప్రగతి

# సంబరాలు

వనం నాగయ్య, కెరటం న్యూస్

పట్టణ ప్రగతి ర్యాలీలో ఆకర్షణగా నిలిచిన బతుకమ్మలతో వేలాది మహిళమణులు, ట్రాక్టర్లపై సఫాయి అన్న సలాం అన్న స్లోగన్లతో, సత్తుపల్లి పట్నంలో అభివృద్ధి పనులు మున్సిపాలిటీ భవనం, అర్బన్ పార్క్ శకటాలు, పట్టణ ప్రగతి పేరుతో, పారిశుధ్య కార్మికురాలి ఫోటోతో ఏర్పాటు చేసిన భారీ బతకమ్మలు, కోలాటాలు డీజే ఆటపాటలతో వేడుకలు మిన్నంటాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గారి అధ్వర్యంలో తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం స్థానిక మునిసిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ వీపీ . గౌతమ్ గారు పాల్గొన్నారు. జీవీ మాల్ నుంచి సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన ర్యాలీని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్ జండా ఊపి ప్రారంభించగా ర్యాలీలో బతుకమ్మలతో వేలాది మహిళమణులు, ట్రాక్టర్లపై సఫాయి అన్న – సలాం అన్న స్లోగన్లతో, సత్తుపల్లి పట్నంలో అభివృద్ధి పనులు మున్సిపాలిటీ భవనం, అర్బన్ పార్క్ శకటాలు, పట్టణ ప్రగతి పేరుతో, పారిశుధ్య కార్మికురాలి ఫోటోతో భారీ బతకమ్మలు, కోలాటాలు డీజే ఆటపాటలు ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు పూలాభిషేకం చేసి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కౌన్సిలర్లను సన్మానించారు. ఎల్ఈడీలపై పట్టణ అభివృద్ధిపై చేసిన పాటలు ప్రదర్శించగా, చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



# ఖమ్మం నగరం
# రాష్ట్రానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి..)

32వ డివిజన్ గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల(బహుబలి) ట్యాంక్, 53వ డివిజన్ ఎన్ఎస్పీ క్యాంపులోని రూ.1.80 కోట్లతో నిర్మించిన 10లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్, 43వ డివిజన్ సెంటర్‌లో రూ.1.50కోట్లతో నిర్మిం చిన 8లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంక్‌లను మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఎనిమిదేళ్లలో రాష్ట్రప్రభుత్వం ఖమ్మం అభివృద్ధికి కోట్లాది రూపాయలు విడుదల చేసిందన్నారు. 75 ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం ఏడేళ్లలోనే సాధ్యమైందన్నారు. ఖమ్మం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాడు ఖమ్మం నగరం అత్యంత దారుణమైన దుస్థితిలో సరైన రోడ్లు లేక, త్రాగునీరు రాక.. ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు, ఇరుకైన దారులు, రోడ్ల మీద చెత్త చెదారంతో దుర్గంధభరితంగా ఉండేదన్నారు. ముఖ్యంగా ఖమ్మం త్రీ టౌన్ లో త్రాగునీటికి తీవ్ర ఎద్దడి ఉండేదని దానిని నేడు శాశ్వతంగా పరిష్కరించగలిగామని గుట్టల బజార్ లో రూ.3.48 కోట్లతో నిర్మించిన 23 లక్షల లీటర్ల సామర్థ్యం గల బహుబలి ట్యాంక్ తో మొత్తం గృహాలను నల్లా కనెక్షన్లు ఇచ్చి త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. సొంత ఇంటిని శుభ్రం చేసుకున్న మాదిరిగా ఒక్కొక్కటిగా సమస్యలను అధిగమిస్తు, అభివృద్ధి చేసుకుంటూ నేడు ఖమ్మం రాష్ట్రానికే ఆదర్శంగా నిలువటం గర్వంగా ఉందన్నారు. నేడు రాష్ట్రంలో ఖమ్మం రోల్ మోడల్‌గా నిలిపామని పేర్కొన్నారు.

ఖమ్మం అభివృద్ధిలో భాగస్వాములు అయి తనవంతు కర్తవ్యంగా ఖమ్మంను టైర్ సిటీస్ వరుసలో నిలుపలని దృఢంగా సంకల్పించుకున్నానని అది నేడు ఆచరణలో చేసి చూపించగలిగామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఅర్ నేతృత్వంలో, పురపాలక మంత్రి కేటిఆర్ గారి సహకారంతో నేడు ఖమ్మం రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లుకు ఆదర్శంగా నిలువడం మనకు గర్వకారమన్నారు. ఖమ్మం నగరంలో ఒకప్పుడు వాటర్ ట్యాంకులు గల గల అంటూ తిరుగుతానే ఉండేవి.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఖమ్మం నగరం చిన్న చిన్న రోడ్లతో ట్రాఫిక్ సమస్యలతో ఉండేది.. ఇపుడు ఎక్కడ అయిన ఏ రోడ్లు చూసినా విశాలంగా ఉన్నాయి. రోడ్లు విస్తరించాం, ఖమ్మంలో సరైన స్మశాన వాటిక ఒక్కటి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు బల్లెపల్లి, కాల్వఒడ్డు వైకుంఠధామల ముందు ప్రజలు సెల్ఫీలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. ఖమ్మం ప్రజలకు, చిన్న పిల్లలకు ఆహ్లాదం కోసం ప్రతి డివిజన్లలో పార్కులు, అందులో ఓపెన్ జిమ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్, తాగునీరు ఇలా అనేక వసతులు అందుబాటులోకి తీసుకొచ్చామని, తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం ప్రజా అవసరాల కోసం, అభివృద్ధి కోసం దాదాపు 2వేల కోట్ల రూపాయల నిధులు ఇచ్చిందన్నారు.



నగరంలో అన్ని ప్రాంతాల్లో పార్కులు, ఓపెన్ జిమ్ లు, పబ్లిక్ టాయిలెట్స్, వెజ్ అండ్ నాన్-వెజ్ మార్కెట్ లు, అన్ని ప్రాంతాలలో రైతు బజార్ లు, వాక్ వే లు, సెంట్రల్ లైటింగ్ లు, వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, ఫుట్ పాత్‌లు, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరుకొసం నూతన ఓవర్ హెడ్ టాంక్‌లు, అన్ని జంక్షన్ లలో కూడళ్లు, ఇలా అనేక అభివృద్ధి పనులు చేసుకుని ప్రజలకు మెరుగైన వసతులు, సౌకర్యాలు అందిస్తున్నామని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఎక్కడైనా చిన్న సమస్యలు తలెత్తినా తక్షణమే స్పందించి పరిష్కరించుకుంటున్నమని వివరించారు. అనంతరం అవతరణ ఉత్సవాల వేడుకల్లో భాగంగా ఎస్ అర్ బీ జీ ఎన్ ఆర్ మైదానం నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు మున్సిపల్ సిబ్బంది చే భారీ సంఖ్యలో చేపట్టిన వాహనాలతో ర్యాలీ ప్రదర్శనను మంత్రి పువ్వాడ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, బిక్కసాని ప్రశాంత లక్ష్మి, క్లైమెంట్, మక్బూల్, దొన్వాన్ సరస్వతి, పగడాల శ్రీవిద్య, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈఈ రంగారావు, నాయకులు ఉన్నారు.

## మేదావులపై నల్లచట్టాల ప్రయోగం న్యాయం కాదు

**ఖమ్మం క్రైం, కెరటం న్యూస్**

తెలంగాణా రాష్ట్రం గర్వించదగ్గ మేదావి , గత 30 సం పైగా అనేక విశ్వవిద్యాలయల లో తన ప్రసంగాల ద్వారా చైతన్య పరుస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్ , ప్రొ? కాశీం లాంటి వేదావులను నల్ల చట్టాల పేరుతో నోరు మూయించాలని చూడటం న్యాయం కాదని చైతన్య వేదిక , స్పర్శ అధ్యయన వేదికల బాధ్యు లు తాళ్ళురి వేణు , కాకి బాస్కర్ అన్నారు . మహిళా ఉద్యమ నాయకులు ఆయన పీఓడ బ్ల్యూ సంధ్య , అరుణోదయ విమలక్క , పద్మజ షా తదితరులు152 మంది పై , ఇతరులపై రాజద్రోహ చట్టం (ఉపా) ప్రయోగిస్తూ ఎఫ్ ఐ ఆర్ విడుదల చేయటాన్ని నిరసిస్తూ స్థానిక అంబేష్కర్ విగ్రహం వద్ద ప్రజాస్వామ్య , రాజ్యాంగ రక్షణ కావాలని ప్రదర్శన నిర్వహిం చారు . అనంతరం వారు మాట్లాడుతూ దేశం లో, రాష్ట్రంలో అనేక మంది మేదావులను , విద్యావేత్తలను , ఉద్యమకారులను బ్రిటిష్ కాలం నాటి నల్లచట్టాలు ప్రయోగించి ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని , అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికే రక్షణ లేకుండా పోతున్నదని




వాపోయారు . మేధావులు అణిచి వేత ఏమాత్రం న్యాయం కాదని అన్నారు . న్యాయం కోసం పోరాడే వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే అని సామాజిక బాధ్యతను మరచిపోతే భవిష్యత్ అంధకారం అవుతుందని అన్నారు . తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికల ముం దు ఈ చట్టాన్ని ఎందుకు ముందుకు తీసుకు వొస్తున్నారో ప్రజలు , మేథావులు , విద్యార్థులు అర్థం చేసుకోవాలని అన్నారు . సమాజ శ్రేయ స్సు కోసం పని చేసేవారిని రక్షించు కోవలసిన బాధ్యత తెలంగాణా సమాజంపై ఉందని , హరగోపాల్ , కాశీం, సంద్య , విమల తదితర 152 మంది పై పెట్టిన ఉపా కేసును వెంటనే రద్దు పరచాలని డిమాండ్ చేశారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రేసీ జిల్లా నాయకులు గిరి, శోభ, హన్మంతరావు, సురేష్, పీడీఎస్ యూ నాయకులు మస్తాన్, శ్రీకాంత్, టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు చెల్ది బాబురావు, వెంకట్ నారాయణ, ప్రసాద్, పూర్ణచందర్ రావు, శ్రీకాంత్ తెలంగాణా ఉద్యమకారులు సురేష్ , పార్టీ గాయకులు తేజ, క్రాంతి, అనంత వచ్చునాయక్, యాకుబ్, తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



### కార్పొరేటర్ అలియాను పరామర్శించిన
## మంత్రి పువ్వాడ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవలే కాలుకు స్వల్ప గాయమై పీఎన్ వీ ఎస్ వీ ప్రసాద్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స చేయించుకుని కోలుకుంటున్న 38వ డివిజన్ కార్పొరేటర్ ఆలియా షౌకత్ అలీ ని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్ కమర్తపు మురళి, పలేపు విజయ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ పట్టణాల సొగసు
# చూడ తరమా..

(మొదటిపేజీ తరువాయి..)

వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్, భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ దశాబ్ది వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, యువ నేత కేటీఆర్ గార్ల సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పట్టణాలు సాధించిన ప్రగతి ఇతర రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు ఆదర్శమని కొనియాడారు. పట్టణాభివృద్ధి కార్యక్రమంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీకి, ప్రతి కార్పొరేషన్ కి, ప్రతి గ్రామ పంచాయతీకి వందలాది కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తూ.. ప్రగతి పరుగులెత్తిస్తున్న ఘనత కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మాత్రమే దక్కిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ప్రతివినతిని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, యువ నేత కేటీఆర్ గారు నిధులను మంజూరు చేస్తూ నేడు తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా పాలకవర్గం పనిచేసేందుకు దోహదం చేశారని తెలిపారు. గతంలో ఇల్లందు నియోజకవర్గంలో కనీసం మౌలిక సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు పడమని, కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి అని ముఖ్యమంత్రి కేసీఆర్ సాధ్యంలో అన్ని ం`కాల మౌలిక వసతులు ఏర్పడి డిమాండ్ పెరి గిన మార్కెట్ వ్యవస్థగా నేడు ఇల్లందు నియోజకవర్గం మారడం హర్షనీయమైన విషయమ ని తెలిపారు. కనివిని ఎరగని రీతిలో నియో జవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న స్థానిక శాసన సభ్యురాలు హరిప్రియ నాయక్ ని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని నియోజవర్గ ప్రజలను కోరారు.

**ఇల్లందు మున్సిపాలిటీ వర్కర్ అరుదైన గౌరవం..**

మున్సిపల్ వర్కర్‌లను పాలకవర్గంతో కలిసి సన్మానాలు నిర్వహించారు. పాలకవర్గం సభ్యులతో కలిసి స్వయంగా సీనియర్ సానిటేస్ వర్కర్‌ల కాళ్ళను కడిగి ఇల్లందు నియోజకవర్గం మున్సిపాలిటీ అభివృద్ధి నిత్యం శ్రమిస్తూ చేస్తూ కృషి చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. జీవో 76 పట్టాల పంపిణీ సింగరేణి భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని ఎన్నో ఏళ్ల నుండి జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు 110 గజాల లోపు ఉన్న నివాసాలకు జీవో 76 క్రమబద్ధీకరణ ద్వారా ఇళ్లపట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్, కమిషనర్, మార్కెట్ చైర్మన్, కౌన్సిలర్ లు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ముందస్తు అరెస్టులను ఖండించండి: ఎస్ఎఫ్ఐ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

హన్మకొండ జిల్లాలో ఈ నెల 17న ఐటి మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా ఒకరోజు ముందే ఎస్ఎఫ్ఐ నాయకత్వాని అక్రమంగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్లో నిర్బందించడాన్ని మేథావులు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి ప్రవీణ్ కోరారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని, కాకతీయ యూనివర్శిటీలో హస్టల్స్, మెస్, సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న నాయకత్వాని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిజంగా విద్యారంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే పర్యటనలు సందర్భంగా భయపడి పోలీసులతో ఎందుకు ముందస్తు అరెస్టు చేయిస్తున్నారని ప్రశ్నించారు. అమ్మాయి అని చూడకుండా పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో నిర్బందించడం దుర్మార్గం అన్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మిశ్రీన్ సుల్తాన,మరియు జిల్లా నాయకత్వాని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## రుణ దరఖాస్తు గడువును పొడిగించండి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

వెనుకబడి తరగతులకు బిసి వృత్తి రుణాల కొరకు ఆన్లైన్ తేదీని జూలై నెల వరకు పొడిగించాలని బిసి హక్కుల పోరాట సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బిసి హక్కుల పోరాట సమితి సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశంలో సీనియర్ నాయకులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ బిసి రుణాల పై ఈనెల 20 వ తేదీ వరకు గడువు విధించారని కానీ ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు రావడానికి ప్రభుత్వ కార్యాల యాల్లో జాప్యం జరుగుతుందని సాంకేతిక సమస్యలు కూడా ఇబ్బంది పెడుతున్నాయని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని జూలై చివరి వరకు గడువు తేదీని పొడిగించాలని కోరారు. ఈ రుణ సౌకర్యాన్ని కొన్ని కులాలకే పరిమితం చేయడం సరైంది కాదని బిసి వర్గాలన్నింటికి వర్తింపజేయాలని ఆయన కోరారు. ఇప్పటికే ఆరు లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇంకా చాలా మంది ప్రభుత్వ కార్యాలయాల చుట్టు దరఖాస్తు చేసుకునేందుకు తిరుగుతున్నారని. ఆయన తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ను కూడా రూ. 1000 కోట్లకు పెంచాలని, అర్హులైన బిసి లందరికీ బిసి బంధు పథకాన్ని వర్తింపజేసి రూ. 10 లక్షలు అవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సిహెచ్ సీతామహాలక్ష్మీ, నూనె శశిధర్, పగ్గిళ్ల వీరభద్రం, జ్వాలా నర్సింహారావు పాల్గొన్నారు.

## హ్యుందాయ్ నూతన వాహనాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్



మధిర,జూన్16(కెరటం న్యూస్): నూతన టెక్నాలజీతో భారత్ హ్యుందాయ్ నుండి విడుదల కాబడిన రూరల్ ఫ్లోట్ ఆక్టివిటీ మరియు ఉచిత టెస్ట్ డ్రైవ్ ఎల్ఈడి డిస్ప్లే గ్రాండ్ ఐ10 నియోస్ వెహికల్ ను భారత్ హ్యుందాయ్ మధిర నందు శుక్రవారం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదగా ప్రారంభించారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి ఆధ్వర్యంలో చేరికలు**

వనం నాగయ్య, కెరటం న్యూస్



వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దురాగ్రప్రసాద్ ఖమ్మం జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు,వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టలోకి జాయిన్ అయిన కొండకుడెం గ్రామ నాయకులు ఏమ్ఎల్ పార్టీ నుంచి ఆళ్ళ వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నుంచి పగడవరపు పుల్లారావుతో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైరా మండలం కొండ కుడెం గ్రామ నాయకులు పలు కుటుంబాలు కాంగ్రె స్ పార్టీ పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏవిధముగా సంక్షేమ పథకాలు ఇస్తుందో ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది అని మా గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైంది అని నమ్మి ఈ రోజు పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో కి వచ్చినమని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎల్ డీ ఎం కో-ఆర్డినేటర్ మద్దినేని రమేష్,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, పాలేటి నరసింహారావు, పోదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, దొంతుబోయిన వీరభద్రం, కస్తాల గోపాలరావు, దారెల్లి దానియేలు,తోటపల్లి కృష్ణా, మోదుగు వెంకటేశ్వర్లు, బడుగుల గంగరాజు, వాడపల్లి నరసింహారావు, పఠాన్ అయుబ్ ఖాన్,షేక్ అఫ్జల్, పువ్వాళ్ళ రాము,బొర్రా గోవిందారావు, వెంపటి రంగా,గొల్లపూడి కృష్ణారావు, బోళ్ళ గంగా రావు, అది ఆనందరావు, దొంతుబోయిన శ్రీను, తోటకూర గోపి,శంకర్ నాయక్,మద్ది వీరారెడ్డి, పాలకుర్తి నాగేశ్వర రావు,కొమరనేని కిరణ్,క్రిను, కాకాటి ఏసు మామిళ్ళపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# ఘనంగా పట్టణ ప్రగతి వేడుకలు

మధిర,జూన్16(కెరటం న్యూస్):

తెలంగాణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెడ్డి గార్డెన్ లో పట్టణ ప్రగతి దినోత్సవం వేడుకలను మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణ ప్రగతిలో మధిర అభివృద్ధికి సంబంధించిన బోచర్లు ను ఈ సందర్భంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గ్రామపంచాయతీకి ఎన్నికల కూడా దొరకలేదు 2005 నుండి 13 వరకు కేవలం 18 లక్షలతోనే మధిర గ్రామ పంచాయతీలో ఆనాటి పాలకవర్గం అభివృద్ధి పనులు చేపట్టినారు. చైర్పర్సన్ మొండితోక లతా ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో మధిర అభివృద్ధి అభివృద్ధి కార్యక్రమా లు నిర్వహించారు.మంత్రులు కేటీఆర్, అజయ్ కుమార్ సహకారంతో 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.మధిరలో రాజకీ యాలకు అతీతంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి తెలంగాణ ఏర్పడిన తర్వాత మాత్రమే జరిగిందని జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారం లేకుండానే మంత్రుల కేటీఆర్, అజయ్, ఎంపీ నామ, కొండబాల సహకారంతో మధిరని అభివృద్ధి చేశామని, సఫాయి కార్మికుల సేవలను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ వారి జీతాలు మహానుభావుడికి మీరందరూ రుణపడి ఉన్నారని అన్నారు.ఎన్నికల అప్పుడు వచ్చి మాయమాటలు చెప్పే ప్రభుత్వం మాది కాదు అని రానున్న కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ని మరోసారి మనందరం ఆశీర్వదించి మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని వారి సందర్భంగా తెలియజేశారు. మరో ముఖ్య అతిథి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలు మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మున్సిపాలిటీలు ఎంతో ప్రగతిని సాధించాలని దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి అనేకమైన అవార్డులను పొందామని వైకుంఠ ధామాలు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడంతో దేశంలోని రాష్ట్రాలని తెలంగాణ రాష్ట్రం అన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయని పల్లెలు, మున్సిపాలిటీల , కార్పొరేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర్నుంచి ఎంత అభివృద్ధిని చెందని ఎంపీ నామా అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సభ్యులు చావా వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకటరెడ్డి, తాసిల్దార్ జి కృష్ణ, ఎంపీడీవో ఎస్కే సాలార్ సాహెబ్, కౌన్సిలర్లు మల్లాది వాసు, యన్నం శెట్టి అప్పారావు, మేడికొండ కళ్యాణి కిరణ్, గద్దల మాధురి, ధరావత్ మాధవి, ఇక్బాల్, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డును చెత్తమయంగా మార్చుతున్న వారిపై

# మంత్రి పువ్వాడ ఆగ్రహం

**- ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సూచన**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వేల కోట్ల రూపాయలతో ఒక పక్క ఖమ్మం నగరాన్ని అభివృద్ధి, సుందరీకరణ చేస్తుంటే మీరు ఓ పక్క రోడ్లను చెత్త మయంగా మార్చడం ఏంటని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లను విస్తరించి ప్రజా రవాణాను మెరుగు చేస్తుంటే ఇలా రోడ్లపై చెత్త కుప్పలు పేర్చి మీ వ్యాపారం చేసుకుని వెళ్లిపోతే దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఖమ్మం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మర్చామని ఆ సంస్కృతికి మనం కలిసి కట్టుగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రతి రోజు రోడ్లను ఎంతి కష్టించి శుభ్రం చేస్తున్నారని, మీరు ఇలా చేయడం సరికాదన్నారు. ఇది మన ఊరు, మన ప్రాంతం పరిశుభ్రత పై మనకు బాధ్యత ఉండాలి అలానే ప్రజలు, చిరు వ్యాపారులు కూడా తమ వంతు సహకారం అందించాల్సింది పోయి ఇలా రోడ్డుపై ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని, మీకోసం ప్రత్యేకంగా వ్యాపార సముదాయాలు ఎర్పాటు చేయడం జరిగిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు ఆందోళన

**- నాలుగేళ్లుగా ప్రేమించి మోసం చేశాడంటూ ఆగ్రహం**

**- ప్రియురాలికి అండగా నిలిచిన కులస్తులు**

నేలకొండపల్లి, జూన్ 16-కెరటం న్యూస్ : ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు, ఆమె బంధువులు ఆందోళనకు దిగిన ఘటన శుక్రవారం మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో జరిగింది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన గంధం సుక్కయ్య ప్రభావతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. గత ఏడు సంవత్సరాల క్రితం తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. పెద్ద కూతురుకి వారు ఉన్నప్పుడే పెళ్లి చేయగా చిన్న కూతురు రమ్య నాయనమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటుంది. వారి ఇంటి ఎదురుగానే ఉంటున్న బొడ్డు నాగులు వీదమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెలిద్దరికీ పెళ్లిళ్లు కాగా కుమారుడు శ్రీను చదువుకుంటున్నాడు. శ్రీను, రమ్య ఇద్దరు గత నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. శ్రీను తన తల్లిదండ్రులు, అక్క బావల ఒత్తిడితో మేనమామ కూతురుతో ఇటీవల పెళ్లి నిశ్చయమైంది. పూలు పండ్లు పెట్టుకుని నిశ్చితార్థానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ప్రియురాలు రమ్య తనను నాలుగేళ్లుగా ప్రేమించి నేడు నన్ను కాదని వేరొకరిని ఎలా పెళ్లి చేసుకుంటావంటూ శ్రీనుని  నిలదీసింది. తన మేనమామ కూతురుతో పెళ్లి అనంతరం నిన్ను కూడా చేసుకుంటానని శ్రీను రమ్యను నమ్మించే ప్రయత్నం చేశాడు. శ్రీను మాటలతో తాను ప్రేమించి మోసపోయాననే విషయాన్ని గ్రహించిన రమ్య నన్ను కాదని మీ మేనమామ కూతుర్ని ఎలా చేసుకుంటావో చూస్తాను అంటూ తన కులస్తులు బంధువులందరినీ పోగేసి శ్రీను ఇంటి ఎదుట ఆందోళనకు దిగింది. ఆమె ఆందోళనకు కాలనీ కులస్తులంతా అండగా నిలిచారు. రమ్యను పెళ్లి చేసుకునే వరకు ఆమె తరపున అండగా ఉంటూ పోరాడతామంటూ కులస్తులు శబదం చేశారు. గ్రామ కులస్తులంతా తమ కుల కట్టుబాట్లు నిర్ణయాల మేరకు శ్రీనుతో రమ్య పెళ్లి అయ్యేంతవరకు శ్రీను ఇంట్లోనే రమ్య ఉండేలా నిర్ణయం చేశారు.



## ప్రొఫెసర్ జి.హర గోపాల్‌పై రాజద్రోహం, దేశ ద్రోహం

# కేసులు దుర్మార్గం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం, 2023 జూన్ 16 (శుక్రవారం):



విద్యా వేత్తలు ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ పద్మజషాతో పాటు ప్రముఖ కళాకారులు, సామాజిక కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం 'ఉపా' కింద కేసు నమోదు చేయటం తీవ్ర విస్మయం కలుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జి.హరగోపాల్‌పైన రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు నమోదవ్వటం దుర్మార్గమని బాధ్యతారహితంగా కేసులు నమోదు చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిరచారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ "ఉపా" చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండాల్సింది కాదని రాజద్రోహం, దేశద్రోహం లాంటి కేసులు పెట్టొద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని గుర్తు చేశారు. ఉపా చట్టాన్ని తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హరగోపాల్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అనేక పత్రికలకు వ్యాసాలు రాస్తూ రచనలు కొనసాగించారని, అలాంటి పుస్తకాల్లో ఆయన పేరు వున్నదని పోలీసులు చెబుతూ కేసు నమోదు చేయటం దుర్మార్గం అన్నారు. తెలంగాణలో అన్ని అంశాలపై అవగాహన వుండి రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి హరగోపాల్ అని పేర్కొన్నారు. తెలంగాణ సమకాలీన సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. అలాంటి హరగోపాల్‌పైన ఉపా కేసు పెట్టి వేధించటం పాలకుల దుశ్చర్యకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామికవాది అయిన ప్రొఫెసర్ హరగోపాల్‌పై పోలీసులు కేసు పెట్టటం అన్యాయమని, ఆయనతోపాటు ప్రొఫెసర్ పద్మజాషా తదితరులపై కారణం లేకుండా కేసులు పెట్టటం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే వారిపై పోలీసు నమోదు చేసిన కేసును ఉపసంహరించుకొనేందుకు చర్యలు తీసుకోవటం తెలంగాణ ప్రయోజనాలకు ఉపయోగదాయకంగా వుంటుందని నున్నా సూచించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తూ తెస్తున్న ఇలాంటి దుర్మార్గమైన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కేంద్రంలోని బిజెపికి సహకరించే వైఖరి కనిపిస్తుందని, వెంటనే పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నున్నా ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: పిడిఎస్యు ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది విద్యార్థుల బల్లిదానంతో రాష్ట్రం సాధించు కుంటే ఈరోజు ప్రశించే గొంతులపై అక్రమంగా కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇలాంటివి మానుకోవాలని ప్రజా సంఘాలు రచయితలు పౌరవహకుల నాయకులకు పెట్టిన కేసులు ఎత్తివేయాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంఘాలు, రచయితలు, హక్కుల సంఘాల నేతలపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ఉపా కేసు నమోదు చేయడం దుర్మార్గం. ప్రముఖ రాజనీతజ్ఞుడు,విశ్రాంతాచార్యులు, పౌర హక్కుల నేత హర గోపాల్,పీఓడబ్ల్యూ నాయకురాలు సంధ్య,అరుణోదయ విమల, పద్మజ తదితరులపై ఎన్ఐఎ ఉపా కేసు నమోదు చేయడం అన్యాయం.దీన్ని ఉపసంహరించుకోవాలి. ప్రశ్నించే వారిపై ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వం కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడటం దుర్మార్గమైన చర్య . హర గోపాల్ పై బనాయించిన అక్రమ ఉపా కేసు ను తక్షణమే ఉపసంహరించు కోవాలి.ప్రజలు, ప్రజాస్వామిక వాదులు దీన్ని ఖండించాలి. తక్షణమే వీరుపై పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేని పక్షంలో పిడిఎస్యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కేసిఆర్ ప్రభుత్వాన్ని చేరిస్తున్నాం. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్ ఆర్కె గోపి చలపతి పాల్గొన్నారు.



## ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కిరీటంలో

# మరో కలికితురాయి

ఖమ్మం, జూన్ 16-కెరటం న్యూస్:

ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కిరీటంలో మరో కలికితురాయిగా లక్షకు పైగా జనాభా కేటగిరీ లో వినూత్న మునిసిపల్ మౌళిక సదుపాయాల కల్పన విభాగంలో పట్టణ ప్రగతి అవార్డ్ ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పొందింది. ఉత్తమ కూడళ్ళ అభివృద్ధి, సుందరీకరణ, సెంట్రల్ లైటింగ్, పచ్చని మొక్కలతో కూడిన రోడ్ డివైడర్స్, వివిధ రకాల థీమ్స్ ని ప్రతిబింబించే వాల్ పెయింటింగ్స్, అత్యంత ఆహ్లాదకరమైన లకారం ట్యా%శీ%క్ బండ్, ఖానాపురం చెరువు జలాశయాల అభివృద్ధి, గోళ్లపాడు ఛానల్ సుందరీకరణ, సుందరమైన చారిత్రక పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కి గాను ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కి ఈ అవార్డ్ దక్కింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్లు, మునిసిపల్ సిబ్బంది సమిష్టి కృషితో ఇది సాధ్యమైంది. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని శిల్పారామం లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలన, ఐటి శాఖల మంత్రి కే. తారకరామారావు చేతుల మీదుగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభిలు అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి శ్రీనివాస గౌడ్, రాష్ట్ర పురపాలక శాఖ కమీషనర్ సత్యనారాయణ, అధికారులు, తదితరులు ఉన్నారు.

